అతను పేపరు చదవటం మాని, ఏదో వుత్తరం చదువుకుంటున్నాడు. చదవటం పూర్తయ్యాక ఆ నీలిరంగు కాగితాన్ని జాగ్రత్తగా మడిచి జేబులో వుంచుకున్నాడు. రెండు నిముషాలు వాళ్ళ వంక చూశాడు. తిరిగి ఆ వుత్తరం చదువుకున్నాడు. చిన్నగా, తియ్యగా నవ్వాడు— ఈల వేశాడు. సీతాపతి ఇదంతా గమనిస్తున్నారని అతనికేం తెలుసు? సుబ్బన్నతో బాటు ఆయన కూడా గాఢ — ప్రగాఢ నిద్రలో వున్నాడనేగా అనుకుంటున్నాడు.

సీతాపతి గుండెలు గుబగుబలాడాయి.

వీడెవడో పిచ్చివాడిలా వున్నాడే...

మీదపడి ఏ కత్తితోనో పొడిచి చంపితే?

ఫరవాలేదు. సుబ్బన్న వున్నాడు. గట్టిగా కేకేస్తే నిద్రలేచి వస్తాడు.

సీతాపతి ఎంతగా పోరాడినా నిద్రను మాత్రం గెలవలేక పోయారు.

* * *

పెనుగాలి వీస్తూనే వుంది.

విసుగూ — విరామం లేకుండా వర్షం కురుస్తూనే వుంది.

సీతాపతికి ఘటుక్కున మెలకువ వచ్చింది.

మూడు దాటింది ... ఆ అబ్బాయి వున్నాడో లేడోనని భయంగా చూశారు... పాపం! అతను కూడా మైమరచి నిద్ర పోతున్నాడు... కాదు ... కాదు ... ఒకవేళ తనకు మల్లే నటిస్తున్నాడేమో!

'నిద్రపోతున్నావా అబ్బాయీ?...' అనడిగారు.

జవాబు లేదు.

కొంచెం గట్టిగా,— ఆ తరువాత మరింత గట్టిగా అదే ప్రశ్న వేశారు. టేబిలు మీద చప్పుడు చేశారు. ఉలుకులేదు—పలుకులేదు. సందేహం లేదు—నిద్రలో వున్నాడు.

నెమ్మదిగా వెళ్ళి అతని జేబులోంచి ఆ వుత్తరం తీశారు. ఆ రోజుదాకా సనాతన ధర్మంలో నడుస్తూ, ఎన్నో నియమాలను తు. చ. తప్పకుండా ఆచరిస్తూ వచ్చిన తను ఇలా దొంగతనంగా మరొకరి వుత్తరం చదవటం తప్పే. కాని కొన్ని సందర్భాల్లో అబద్ధమాడటం — దొంగతనం చేయటం తప్పటం లేదు. ఉత్తరం దస్తూరీ మీద గానే ఆయనకేదో అనుమానం కలిగింది. ఘటుక్కున ఎవరు రాసింది పరికించారు.


# మైకో
## ప్రీ ఫిల్టర్ ఇన్సర్ట్
## ధర తక్కువ
ఫిల్టరింగ్‌లో ఎక్కువ సమర్థవంతమైనది



మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు

MICO LICENCE BOSCH

ఆమోదింపబడిన రిప్రెజెంటెటివ్స్

దుర్గ డీసెల్ హౌస్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ 2 ■ ఎస్. జి. ఆటోమొబైల్స్, ఆటోమొబైల్ డీలర్స్, పటేల్ నగర్, నెల్లూరు-2 ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్స్, కాశేశ్వర రావు రోడ్, బకింగ్‌హామ్ పేట పి. ఓ. విజయవాడ ■ పయొనీర్ ఆటోమొబైల్స్ ట్రంక్ రోడ్, గుంటూరు-1 ■ ప్రీమియర్ ఏజన్సీస్, 'దుర్గ భవన్' 141, రాష్ట్రపతి రోడ్, సికందరాబాద్ ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. నెం. 42, సుభాన్ రోడ్, కాకినాడ-1 ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, శివాలయం స్ట్రీట్, బందరు రోడ్, విజయవాడ-2 ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్, ప్రైవేట్ లిమిటెడ్, పొదార రోడ్, వాల్‌టెయిర్ ఆర్. ఎస్., విశాఖపట్నము-4 ■

6 ASP-MICO-169-TEL.

